సోమేశ్వరాలయంలో పూజలు చేసిన చిత్ర హీరో రాకేశ్, నటులు

ఉద్యమ నేతపై ఉన్న ఆరాధనే కేసీఆర్ సినిమా

హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్

పాలకుర్తి, నవంబర్ 24: ఓ తండాలో పుట్టిన గిరిజన బిడ్డ చిన్నప్పటి నుంచి కేసీఆర్ మాటలు విని ప్రభావితమై ఆ నాయకుడిపై ఉన్న గౌరవాన్ని ప్రకటించుకునే సినిమానే కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్)సినిమా అని హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ అన్నారు. కేసీఆర్ సినిమా విజయవంతంగా ప్రదర్శించబడుతున్న సందర్భంగా సినిమా యూనిట్ ఆదివారం సాయంత్రం పాలకుర్తిలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. అర్చకులు రాకేశ్ బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాకేశ్, దర్శకుడు గరుడవేగ అంజీ మాట్లాడుతూ ఒక తండాలో తండ్రి పడిన కష్టాలను ఓ కొడుకు తన తండ్రికి ఇచ్చిన బహుమానమే కేసీఆర్ సినిమా అన్నారు. ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఉద్యమంలో మాట్లాడిన మాటలకు ప్రభావితమై కేసీఆర్‌పై గౌరవాన్ని ప్రకటించుకుని ఆరాధనతో తీసిన సినిమాగా ఆయన అభివర్ణించారు. గిరిజన తండాలో పుట్టిన యువకుడు కేసీఆర్‌పై ఉన్న అభిమానంతో తన పెళ్లికి కేసీఆర్‌ను రప్పించాలని నిర్ణయించుకుంటాడన్నారు. పట్నం వెళ్లి పట్టుదలతో ప్రయత్నించి కేసీఆర్‌ను తన పెళ్లికి ఆహ్వానిస్తాడన్నారు. దీంతో తన అభిమానాన్ని చాటుకున్న యువకుడి పెళ్లికి కేసీఆర్ వెళ్లి ఆశీర్వదిస్తారన్నారు. తెలంగాణ రాక ముందు తండాల్లో నెలకొన్న సమస్యలు సినిమాల్లో ప్రతిబింబిస్తాయన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత తండాల్లో వచ్చిన మార్పులు సినిమాలో కనిపిస్తాయన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన కేసీఆర్ సీఎం కావడంతో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందిందని వివరించారు. భూముల విలువలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని పేర్కొన్నారు. కేసీఆర్ సినిమా కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా అన్నారు. స్వయంభువులుగా వెలిసిన సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాల్కురికి సోమనాథుడు పుట్టిన గడ్డ అంటే కేసీఆర్‌కు ఎంతో అభిమానమన్నారు. కేసీఆర్ సినిమాలోని పాటలో తెలంగాణ తొలి సీఎం కేసీఆరే పాలకుర్తి ప్రాంతం గురించి చెప్పి పాడారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు లోహిత్‌కుమార్‌రెడ్డి, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్ శర్మ, సునీల్ శర్మ పాల్గొన్నారు.

బండా ప్రకాశ్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

ప్రకాశ్‌కు ఆహ్వానపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపల్లి, నవంబర్ 24: శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు హైదరాబాద్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 28న జనగామ జిల్లా కేంద్రంలో ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందించారు. దీనికి బండా ప్రకాశ్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. మాజీ సైనికుడు డాక్టర్ భిక్షపతి– స్వరూప, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం పాల్గొన్నారు.

రథయాత్రకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 24 : సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు కృషి చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు అన్నారు. ఆదివారం స్థానిక వీవర్స్ కాలనీ నుంచి ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథ యాత్ర ప్రారంభమైంది. యాత్రకు కౌన్సిలర్ భూలక్ష్మి నాగరాజు నేతృత్వంలో కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ హిందువుల చైతన్యం, ఐక్యతే లక్ష్యంగా జిల్లాలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. హిందూ బంధువులందరూ యాత్రను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సభ్యులు జగదీశ్, సోమేశ్వర్, రాజశేఖర్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

CHANGE OF NAME
★I, MOHAMMED IMTIAZ ALI (Old Name) H.No: 3-4-582, Sudhanagar Street, Hanamkonda. Dist Pin-506001. TG, Here by declare that. I have changed my name MOHD IMTIAZ ALI (New Name) for all purpose.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'

జనగామ చౌరస్తా, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల సౌకర్యార్థం 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించాలనుకునే వారు సకాలంలో 'ప్రజావాణి'కి చేరుకోవాలని సూచించారు.

వీఆర్ఏల వారసులకు వెంటనే ఉద్యోగాలివ్వాలి

- విద్యార్హతలకు అనుగుణంగా నియామకాలు చేపట్టాలి
- వీఆర్ఏల సంఘం రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న వీఆర్ఏల వారసులు

జనగామ, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : 61 ఏండ్లు నిండిన వీఆర్ఏల వారసులకు ఎదురుచూపులే దక్కుతున్నాయని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏడాదిగా ఉద్యోగాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని ఆ సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జనగామలో సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో సమావేశం అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 61 ఏళ్ల పైబడిన వీఆర్ఏల వారసులకు ఇప్పటికీ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కోర్టు కేసు కారణంగా కొంత జాప్యం జరిగితే ఆ వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం, ప్రభుత్వాలు మారడంతో వీఆర్ఏల వారసులకు ఉద్యోగాల అంశం తెరమరుగైందన్నారు. రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఏడాది జూలైలో జీవో 81ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా 61 ఏళ్ల లోపు వీఆర్ఏలు, 61 ఏళ్లు పైబడిన వీఆర్ఏలను కేటగిరీలుగా ప్రభుత్వం విభజించిందన్నారు. వీరిలో 61 ఏళ్ల లోపు వారికి ఉద్యోగాలు ఇవ్వగా, 61 ఏళ్లు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని అప్పటి కేసీఆర్ సర్కారు ప్రకటించి ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు కూడా ఇచ్చిందని పేర్కొన్నారు. 61 ఏళ్ల లోపు ఉన్న వీఆర్ఏలు వారివారి విద్యార్హతల మేరకు ఇతర శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చి, 10వ తరగతి పాసైతే ఆఫీస్ సబార్డినేట్, ఇంటర్ పాసైతే రికార్డ్ అసిస్టెంట్, డిగ్రీ పాసైన వారికి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. ఇదే మా దిరిగా 61ఏళ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు కూడా వారి విద్యార్హత ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం జీవో విడుదల చేసి రాష్ట్ర వ్యాపితంగా 16,758 మందికి నియామక పత్రాలను అందించిందని చెప్పారు. వివిధ కారణాలతో జాప్యం జరిగిందని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కావస్తున్నా 61 ఏళ్ల పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు మాత్రం ఇప్పటి వరకు ఉద్యోగాలు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

హరితకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, నవంబర్ 24 : మండలంలోని నీర్మాలకు చెందిన బీఆర్ఎస్ బీసీ సెల్ మండల నాయకుడు ఎడ్ల రవి సతీమణి ఎడ్ల హరిత(44) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రవితో పాటు కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి అండగా ఉంటామని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందర రాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేడ విద్యాసాగర్, నాయకులు వంగ అర్జున్, గడ్డం రాజు, కుతాటి నర్సింహులు, ఆలకుంట్ల యాదగిరి, నీర్మాల మాజీ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాసరెడ్డి, కొత్త జలేందర్‌రెడ్డి, ఇంటి సంజీవరెడ్డి, ఎడమ నర్సింహారెడ్డి, ఇంటి మల్లారెడ్డి, చిత్తరంజన్‌రెడ్డి, కాసర్ల దయాకర్‌రెడ్డి, నల్ల నర్సయ్య, మేడ రాంచందర్, మైసయ్య, ఉప్పలయ్య, చిరంజీవి, పానుగంటి గిరి తదితరులు ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బండారి సోమన్న తల్లి లక్ష్మీనర్సమ్మ ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించారు. మరోవైపు బాలయేసు స్కూల్ బస్సుకింద పడి మృతి చెందిన బాలుడు శ్రీహాన్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మైదం చెరువు తండాకు చెందిన ధరావత్ బాను, పెద్ద భాయి తండా సొసైటీ డైరెక్టర్ పూల్ సింగ్ సతీమణి, రామవరలో మాజీ ఉపసర్పంచ్ తాండ ఆంజనేయులు తండ్రి సోమయ్య, వర్ధమాన్ సత్యనారాయణ, సర్ధార్ శిరీష కుటుంబాలను ఎర్రబెల్లి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, సోషల్‌మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ దేశగాని సతీశ్, నాయకులు భూక్యా మంగ్యానాయక్, బాకీ ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిన రామేశ్వరాచారి దంపతులు

కేటీఆర్‌తో నారోజు రామేశ్వరాచారి

జనగామ, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను జనగామకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారోజు రామేశ్వరాచారి దంపతులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చారి దంపతులు కేటీ ఆర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం రామేశ్వరాచారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపిన కేటీఆర్ రానున్న రోజుల్లో పార్టీ తీసుకునే ఉద్యమ కార్యాచరణపై వివరించారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెంట ఉండి బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని కేటీఆర్ సూచించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు శ్రీహర్షిణి

కొడకండ్ల, నవంబర్ 24 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో భాగంగా అండర్ –19 బాలికల విభాగంలో మండల కేంద్రానికి చెందిన గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని బక్కెర శ్రీహర్షిణి ఎంపికైంది. కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీహర్షిణి పాల్గొంటుందని పేర్కొన్నారు.

ఉప్పగల్లులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్, నవంబర్ 24 : మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1995–96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు విద్యా బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ. 20 వేలు విలువైన క్రీడా పరికరాలను, జాతీయ నేతల చిత్రపటాలను బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నాగయ్య, సంపత్‌కుమార్, మాల్లారెడ్డి, సదానందం, గిరిజ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా 'గోపా' పోరాటం

సభ్యత్వ నమోదు పత్రాలు అందుకుంటున్న సభ్యులు

కొడకండ్ల, నవంబర్ 24 : బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(గోపా) పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గోపా మండల అధ్యక్షుడు కారుపోతుల దయానంద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గోపా సభ్యత్వాన్ని రెండు వేలు చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యవర్గంలో మహిళలకు ప్రాధాన్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మాచర్ల ప్రభాకర్, గుర్రం బాలరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ డైరెక్టర్లు దేశగాని నాగరాజు, గిరగాని క్రాంతికుమార్‌ను సత్కరించారు. గోపా మండల అధ్యక్షుడిగా కారుపోతుల దయానంద్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎలికట్టె సోమన్న, ఉపాధ్యక్షులుగా కప్పల రంగయ్య,, పనస రాజు, కోశాధికారిగా దేశగాని సతీష్, కార్యవర్గ సభ్యులుగా నూనెముంతల మనీషా, ముత్యం రజిత, నర్మెట శారద ఎన్నికయ్యారు.

వెల్దండలో హిందూ జ్ఞాన ధర్మ ప్రచారం

నర్మెట, నవంబర్ 24: మండలంలోని వెల్దండలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సభ్యులు ఆదివారం ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన ధర్మ ప్రదాత, సంచాలనాత్మక రచయిత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 అధ్యాత్మిక గ్రంథాలను, త్రైత సిద్ధాంత భగవద్గీతను ఇంటింటికీ పరిచయం చేశారు. హిణ సంస్కృతి, సంప్రదాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక భువనగిరి, జనగామ, చేర్యాల తొర్రూరు కమిటీ సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, ఉపేంద్ర, రామరాజు, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

గూడూరు, నవంబర్ 24: ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం అప్పిరాజుపల్లిలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు గద్దె నరేశ్ (34) తన వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికారు. చివరకు వ్యవసాయ బావిలో పడి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. నరేశ్ ప్రమాదవశాత్తు బావిలో పడినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

అటవీశాఖ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న మేకల మల్లేశం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 24 : అద్దె భవనంలో నిర్వహిస్తున్న అటవీశాఖ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చి సౌకర్యాలు కల్పించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ప్రభుత్వ భవనంలోకి ఫారెస్ట్ ఆఫీసును మార్చి అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. అద్దె భవనంలోని కార్యాలయం ఎవరికీ తెలియదని, అధికారులు వస్తున్నారో లేదో అర్థం కావడం లేదన్నారు. వీలైనంత త్వరలో ప్రభుత్వ భవనంలోకి మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు మేకల మల్లేశ్, బండారి ఐలయ్య, పెద్ది వెంకటయ్య, బండారి రవి, పొన్న రాజయ్య పాలొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం

జఫర్‌గఢ్‌లో వైభవంగా బ్రహ్మోత్సవాలు

స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జఫర్‌గఢ్, నవంబర్ 24 : మండల కేంద్రంలోని వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని అరగంరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సంగంపాలు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహస్వామి వారికి ఉదయం సుప్రభాతం, సేవా కాలం, ప్రాభోదకి, 9 గంటలకు నిత్యాహవచనం, పారాయణం చేపట్టారు. 11 గంటలకు లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవాన్ని అర్చకులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఆరగింపు, తీర్థగోష్టితోపాటు గరుడ వాహనంపై ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అర్చకులు శ్రీనివాసాచారి, కృష్ణమాచారి పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే వివరాలను ఆన్‌లైన్ చేయాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 24 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను పకడ్బందీగా ఆన్‌లైన్ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జార్ఖండ్‌లోని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వేతో పాటు గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డాటా ఎంట్రీ ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. తప్పులు లేకుండా సర్వే వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సర్వే సమయంలో ఇంటికి తాళం వేసి ఉన్న కుటుంబాలతో పాటు వలస వెళ్లిన వారి వివరాలను ఫోన్ కాల్ ద్వారా సేకరించి కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలని సూచించారు. ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్న దృష్ట్యా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రంగా నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల మెస్‌చార్జిలను పెంచిందని గుర్తు చేశారు.

జిల్లాలో కుటుంబ సర్వే పూర్తి : కలెక్టర్

సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో పూర్తయిందని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా అన్నారు. ఎక్కడైనా మిగిలిన కుటుంబాలుంటే వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్ల ద్వారా వివరాలు తెలుసుకున్నామని పేర్కొన్నారు. సర్వే కోసం మిగిలిన కుటుంబాల వివరాలను సెల్ నంబర్ 76739 718 36, 8466851968, 9948187 334ల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు.



జీడికల్ ఆలయం వద్ద క్యూలైన్‌లో భక్తులు (ఇన్‌సెట్‌లో స్వామివారు)

జీడికల్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

లింగాలఘనపురం, నవంబర్ 24 : మండలంలోని జీడికల్ వీరాచల సీతారామచంద్రస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఆదివారం సెలవుదినం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులతోపాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ప్రాతఃకాలంలో సుప్రభాతంతో స్వామివారిని పూజారులు మేల్కొలిపి ప్రత్యేక పూజలుచేసి పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఉదయం, సాయంత్రం నిత్యాహవచనం జరిపి తీర్థప్రసాద గోష్ఠిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీ, జనగామ ఉప్పలమ్మ దేవాలయ ఈవో కేకే రాములు , సిబ్బంది రాజేందర్‌రెడ్డి, భరత్‌కుమార్, మల్లేశం, శంకర్ పూజారులు గట్టు శ్రీనివాసాచార్యులు, విజయసారథి, బుచ్చయ్య శర్మ, గట్టు రఘురాం, రాఘవ, భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు ఆలయ చైర్మన్ ఏలె నరసింహమూర్తి, డైరెక్టర్లు మంద శ్రీధర్‌రెడ్డి, కడకంచి లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలి : డీఈవో

జనగామ చౌరస్తా, నవంబర్ 24 : మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు జిల్లా స్థాయి 'ఫుడ్ కాంపిటీషన్' నిర్వహించారు. రాము మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని రుచి, శుచితో అందించాలన్నారు. వంట గది, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఫుడ్ కాంపిటీషనల్ ప్రథమ బహుమతి పొందిన బీ సుజాత (దేవరుప్పుల)కు రూ.1500, ద్వితీయ బహుమతి ఎం రాణి (జనగామ)కి రూ.1000, తృతీయ బహుమతి కే లక్ష్మి (లింగాల ఘనపురం)కి రూ.500 చొప్పున నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జీ శంకర్‌రెడ్డి, గౌతం రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జఫర్‌గఢ్, నవంబర్ 24 : మండలంలోని తమ్మడపల్లి(జీ)కి చెందిన కొంతం లక్ష్మీ నారాయణ వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించారు. ఈ మేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన కార్